సాక్షి చిత్తూరు

ఆదివారం । 22 । అక్టోబర్ । 2023



ఆఫర్స్.. అదుర్స్..!
దసరా సందర్భంగా జిల్లాలోని వివిధ షాపులు, షాపింగ్ మాల్స్‌లో డిస్కాంట్ ఆఫర్లు ప్రకటించారు. - IIలో



హోరాహోరీగా ఖోఖో పోటీలు
యాదమరి ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి బాలబాలికల ఖోఖో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. - IIలో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	34	22
తిరుపతి	35	22
తిరుమల	30	18
గూడూరు	36	24
నగరి	34	23

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9440901331 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
నగిరి	రూ. 680/-	పలమనేరు	రూ. 850/-
గంగాధర నెల్లూరు	రూ. 575/-	కుప్పం	రూ. 865/-
చిత్తూరు	రూ. 935/-	పుంగనూరు	రూ.1,025/-
పూతలపట్టు	రూ. 640/-		

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

22-10-2023
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

దుర్గాదేవిగా బోయకొండ గంగమ్మ



దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు

చౌడేపల్లె : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం బోయకొండ గంగమ్మ తల్లి దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి గర్భాలయాన్ని సుగంధ సుమాలతో విశేషంగా తీర్చిదిద్దారు. మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేదపండితులు గోవర్ధన శర్మ, విశ్వనాథశర్మ నేతృత్వంలో గణపతి పూజ, స్వస్తివాచనం, దేవనాంది, గణపతి హోమం, చండీ హోమం, పూర్ణాహుతి సమర్పించారు. ఉభయకర్తలు, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, ఈఓ చంద్రమౌళి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆదివారం ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులన కటాక్షించనున్నట్లు వెల్లడించారు.

'జీఐఎస్' సర్వే వేగవంతం

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి జిల్లాలో చేపట్టిన జీఐఎస్ (జియోగ్రాఫిక్ ఇన్ఫార్మేషన్ సిస్టమ్) సర్వేను వేగవంతం చేయాలని, నెలాఖరులోపు పూర్తి చేయాలని ట్రాన్స్‌కో ఎస్ఈ కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఏఈ, డీఈ, ఈఈలు పనులను పర్యవేక్షించాలన్నారు. లైన్ ఇన్‌స్పెక్టర్ల బృందం మరింత ముమ్మరంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సర్వేతో విద్యుత్ ఆస్తుల గణన ద్వారా ప్రతి సెక్షన్ పరిధిలో ఎన్ని స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సర్వీసులు ఉందనే లెక్క తేలుతుందన్నారు. దీంతో భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ఏ మేరకు విద్యుత్ పరికరాలు అవసరమవుతాయో తెలుస్తుందని వివరించారు.

రేపటి 'స్పందన' రద్దు

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా సెలవు రోజు కావడంతో స్పందన రద్దు చేసినట్లు వెల్లడించారు.

పాడి రైతులకు ప్రోత్సాహకం



కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : ప్రభుత్వం జిల్లాలోని పాడి రైతులకు విధేయత ప్రోత్సాహకం అందజేసినట్లు కలెక్టర్ షణ్మోహన్ వెల్లడించారు. శనివారం ఆయన మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ అమలవుతున్న వి.కోట, శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని 710 మంది పాడి రైతులకు రూ.12.36 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.లీటరుకు రూ.0.50 పైసలు చొప్పున విధేయత ప్రోత్సాహకం అందించామన్నారు. ఆ మేరకు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు వివరించారు.



సూర్యప్రభ వాహనంపై వేంకటపతి



చంద్రప్రభ వాహనంపై మలయప్ప





ప్రభల తేజం

వైకుంఠనాథుని సేవించుకుని సూర్యచంద్రులు ప్రభల తేజంతో ప్రకాశించారు. దేవదేవుని దివ్యచరణాలకు లేలేత కిరణాలతో ప్రభాత భానుడు.. వెన్నెల వెలుగులతో నెలరేడు ప్రణమిల్లారు. రామకృష్ణ గోవిందుని అవతారంలో విరాజిల్లుతున్న శ్రీహరిని దర్శించుకుని భక్తులు ఆనందపరవశులయ్యారు. సహస్రదీప కాంతుల్లో శ్రీనివాసుని విరాట్‌స్వరూపాన్ని వీక్షించి తన్మయత్వం చెందారు. శ్వేతవర్ణ కలువల అలంకరణలో ప్రసన్న వదనంతో అనుగ్రహించిన సర్వాంతర్యామి సన్నిధిలో పునీతులయ్యారు.

- అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- సూర్య, చంద్రప్రభ వాహనాలపై ఊరేగిన దేవదేవుడు
- నేడు స్వర్ణరథం, రాత్రి అశ్వవాహనం
- రేపటి చక్రస్నానంతో ఉత్సవాలు పరిపూర్ణం

తిరుమల : తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు శనివారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్ర ప్రభ వాహనాలపై ఊరేగారు. ఉదయం భాస్కరునిపై వేంకటపతి రామకృష్ణ గోవిందా అలంకారంలో స్వర్ణకాంతులీనుతూ భక్తులను కటాక్షించారు. సాయంత్రం ఆలయం వెలుపల సహస్రదీపాలంకరణ సేవలో స్వామివారు ఊయలలూగుతూ కనువిందు చేశారు. రాత్రి చంద్రప్రభ వాహనసేవలో చల్లనయ్య శ్వేత వర్ణ కలువ పువ్వుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవల్లో కళాకారుల అభినయం భక్తులను కట్టిపడేసింది. ఆలయంతోపాటు ఫల, పుష్ప ప్రదర్శనశాలలోని అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నాదనీరాజనం, ఆస్థాన మండపంలో భక్తి, సంగీత కార్యక్రమాలు అలరించాయి.

నేటి వాహనసేవలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు ఆదివారం ఉదయం శ్రీవారికి స్వర్ణరథోత్సవం నిర్వహించనున్నారు. రాత్రి కల్కి అవతారంలో అశ్వ వాహనంపై మలయప్ప ఊరేగనున్నారు.

రేపటి చక్రస్నానానికి సర్వం సిద్ధం

బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదో రోజు సోమవారం ఉదయం చక్రస్నానం నిర్వహించనున్నారు. ఈ మేరకు టీటీడీ అధికారులు సర్వం సిద్ధం చేశారు. పుష్కరిణిలో కొత్త నీటిని నింపి, వందశాతం క్లోరినేషన్ చేశారు. ప్రత్యేకంగా ఇనుప చైన్‌లింక్ కంచెలు నిర్మించారు. భక్తులను ఉదయం 4 నుంచి పుష్కరిణిలోకి అనుమతించనున్నారు.



వాహన సేవలో హైకోర్టు న్యాయమూర్తితో టీటీడీ చైర్మన్ భూమన, ఈఓ ధర్మారెడ్డి, కలెక్టర్



జగదభిరామ..జయజయ రామ



నయనానందకరం



నృత్యోత్సవం

ప్రత్యేక అదాలత్‌లో 19 కేసుల పరిష్కారం

చిత్తూరు అర్బన్: ఉమ్మడి జిల్లాలో శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్‌అదాలత్‌లో 19 కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు తెలిపారు. మోటారు వాహన ప్రమాదాలు, భూ సమస్యల పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా అదాలత్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఆయా కేసులకు సంబంధించి మొత్తం రూ.93 లక్షలు సెటిల్ చేసినట్లు వివరించారు.

ఎకో టూరిజం హబ్‌గా 'కుప్పానిగుంట'



నక్షత్ర తాబేలును పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, డీఎఫ్ఓ చైతన్య

కార్వేటినగరం : మండలంలోని కుప్పానిగుంట అటవీప్రాంతాన్ని ఎకో టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఈ మేరకు కుప్పానిగుంటను ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామితో కలసి సందర్శించారు. డీఎఫ్ఓ మాట్లాడుతూ నగర వన యోజన పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే రూ.2కోట్లు మంజూరు చేశాయని, అందులో రూ.కోటి విడుదలైందని వెల్లడించారు. ఈ నిధులతో వాకింగ్ ట్రాక్, చిన్నారుల ఆట స్థలం, జిమ్, అతిథి గృహం నిర్మించనున్నట్లు వివరించారు. తమకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్రమంలో అక్కడ కనిపించిన నక్షత్ర తాబేలు గమనించి, దాని ప్రత్యేకతను తెలియజేశారు. అనంతరం కార్వేటినగరంలోని స్కంధ పుష్కరిణి, రాణిమహల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ వెంకటసుబ్బయ్య, సెక్షన్ అధికారి రవిరావు, సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గోపి, రైతు విభాగం కార్యదర్శి పద్మనాభశెట్టి, వెంకటేష్, వెంకటరత్నం, దాము పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్స్, వనగరం, చెన్నై

Apollo SPECIALITY HOSPITALS

డా॥ రంజిత్ రెడ్డి
MS, ఆర్థో. ఫెలో ఇన్ ఆర్థోస్కోపీ,
కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ & ఆర్థోస్కోపిక్ సర్జన్,
దిగువ తెలిపిన తేదీన తిరుపతి లో కన్సల్టేషన్ కోసం అందుబాటులో ఉంటారు

తేది: 29 అక్టోబర్ 2023 (ఆదివారం)
సమయం: ఉ. 10:00 గం॥ నుండి మ.1:30 గం॥ వరకు

మోకీలు & భుజం నొప్పి, సంక్లిష్టమైన గాయాలు, ఆస్టియోఆర్థరైటిస్, ఆర్థోప్లాస్టీ, మోకీలు మరియు భుజం ఆర్థోస్కోపీ సర్జరీలు, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్, కీళ్ళు పట్టేయడం, పూర్తి మోకీలు, తుంటి, భుజం & మోచేతి రీప్లేస్‌మెంట్, పార్శ్వ గూని, స్పాండిలోలిస్థిసిస్, నడుము & మెడ నొప్పి, వెన్నెముక సంబంధిత సమస్యల కోసం సంప్రదించండి.

OPD క్లినిక్
10-13-514, తిలక్ రోడ్, రెడ్డి అండ్ రెడ్డీస్ కాలనీ, తిరుపతి, ఆం.ప్ర. - 517501

అపాయింట్‌మెంట్స్ కోసం: 90309 67624



ఇస్రోలో విజయోత్సాహం


క్రూమాడ్యూల్ సేవ్ చేసిన తర్వాత కోస్టల్ నేవీ అధికారుల సంబరాలు

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం ఇక్కడి నుంచి ప్రయోగించిన గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ టీబీ–డీ1 ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు సంబరాల్లో మునిగితేలారు. ఈ ప్రయోగంలో క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టంను అంతరిక్షంలోకి పంపించి దాన్ని సురక్షితంగా కోస్టల్ నేవీ గార్డ్స్ సేవ్ చేశారు. భూమి నుంచి 17 కిలోమీటర్ల ఎత్తులో అంతరిక్షంలోకి వెళ్లి పది పారాచూట్ల సహాయంతో సముద్రంలో పడిన క్రూ మాడ్యూల్‌ను కోస్టల్ నేవీ గార్డ్స్ సురక్షితంగా కాపాడారు. మానవులను అంతరిక్షంలోకి పంపించే ప్రయోగాలకు ఇది తొలిమెట్టుగా ఇస్రో పేర్కొంది.

STAFF REQUIRED
Project Manager (10 Years Exp. in B. Tech Civil)
1. Site Engineer (B.Tech - Civil)
2. Site Engineer (Diploma - Civil)
3. Site Supervisor (Civil)
4. Accountant/ Store Keeper
5. Quantity Surveyor (Civil)
6. Electrical Engineer (B. Tech)
7. Surveyor (Total Station)
8. Office Boy
Above posts minimum 3 to 5 years Experience in Construction Field
Mail. ID: cnrinfratech18@gmail.com
Phone No.7386282227

కరూర్ వైశ్యా బ్యాంక్ (Karur Vysya Bank)
డివిజనల్ కార్యాలయం, డోర్ నెం.6-8-1250,మొదటి అంతస్తు, ప్రియా టవర్స్, ఎన్జీఓస్ కాలనీ, కె.టి.రోడ్డు, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి- 517501

స్వాధీనతా ప్రకటన, (స్థిరాస్తి కోసం)
సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002(రూల్ 8(1)) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం,2002 (చట్టం: 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించు కుంటూ ది **కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **12.05.2023** తేది గల డిమాండ్ నోటీసు జారీ చేసి ఋణగ్రహీత
1) **మెస్సర్స్ సీమల్లి సిల్క్స్,** డి.నెం.8-99-ఎ, తిరుపతి రోడ్డు, పుత్తూరు... ఋణగ్రహీత
2) **శ్రీ ఎ.ఎస్.మహమ్మద్ షఫీక్,** తండ్రి శ్రీ ఎ.అబ్దుల్ నజీర్ అహ్మద్, డి.నెం.5-2ఎ, సెంగుందర్ వీధి, పుత్తూరు - 517583 ... ప్రొప్రయిటర్/ గ్యారంటారు
3) **శ్రీమతి ఎ.ఎస్.కరీమున్నీసా,** భర్త శ్రీ ఎ.అబ్దుల్ నజీర్ అహ్మద్, డి.నెం.5-2ఎ, సెంగుందర్ వీధి, పుత్తూరు - 517583 ... ప్రొప్రయిటర్/ గ్యారంటారు
వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తం **రూ.12,02,336.02 పై (అక్షరాల పన్నెండు లక్షల రెండు వేల మూడు వందల ముప్పై ఆరు రూపాయల రెండు పైసలు మాత్రమే)** లను + దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.
ఋణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని నిబంధన 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **18.10.2023** తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా తేది:30.09.2023 నాటికి **రూ.8,59,416.02 (అక్షరాల ఎనిమిది లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల పదహారు రూపాయల రెండు పైసలు మాత్రమే)** లను + తేది: 01.10.2023 నాటి నుండి దానిపై తదుపరి వడ్డీ+ ఖర్చులు కలిపి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 క్రింద ఋణగ్రహీత తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు

షెడ్యూలు-ఎ (తనఖాలో వున్న ఆస్తుల వివరములు)
ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, పుత్తూరు, పుత్తూరు మండలం, తిరుపతి రోడ్డు వార్డునెం.8, సర్వేనెం.191/2ఎ, డి.నెం.8-55 & 8-56 లోని శ్రీ ఎ.ఎస్.మహమ్మద్ షఫీక్ మరియు ఎ.ఎస్.కరీమున్నీసా పేరున వున్న 231.32 చ.గ./ 2081.94 చ.అ.(ఐటంనెం.1- 111.66చ.గ. / 1005 చ.అ. + ఐటంనెం.2 - 119.66చ.గ. /1076.94 చ.అ.) గల కమర్షియల్ భూమి మరియు ఇందున నిర్మించిన భవనం.
ఐటంనెం.1- శ్రీ ఎ.ఎస్.మహమ్మద్ షఫీక్ పేరున వున్న 111.66 చ.గ. /1005చ.అ. (రిజిష్టర్డ్ విక్రయపత్రంనెం. 264/1994 ప్రకారం) భూమికి హద్దులు: **తూర్పు:** తిరుపతి రోడ్డు, **పడమర:** నందగోపాల్ ఇల్లు, **ఉత్తరం:** బావనారాయణ ఇల్లు మరియు మిషన్ క్రిష్ణ ఇల్లు, **దక్షిణం:** ఎ.ఎస్.కరీమున్నీసా యొక్క స్థలం మరియు ఇల్లు
ఐటంనెం.2- శ్రీ ఎ.ఎస్.కరీమున్నీసా పేరున వున్న 119.66 చ.గ. /1076.94చ.అ. (రిజిష్టర్డ్ విక్రయపత్రంనెం. 242/1994 ప్రకారం) భూమికి హద్దులు: **తూర్పు:** తిరుపతి రోడ్డు, **పడమర:** నందగోపాల్ ఇల్లు, **ఉత్తరం:** విక్రయదారు సి.ఎస్.ముత్తమ్మ అనే జేజమ్మ యొక్క ఆస్తి, **దక్షిణం:** బావనారాయణ ఇల్లు మరియు మిషన్ క్రిష్ణ ఇల్లు.

షెడ్యూలు-బి (తనఖాలో వున్న ఆస్తుల వివరములు)
తనఖాలో వున్న మొత్తం చరాస్తులు (ప్రస్తుతపు మరియు భవిష్యత్తు రెండూ)
గమనిక:ఋణగ్రహీత మెస్సర్స్ సీమల్లి సిల్క్స్ వారు పైన తెలిపిన స్థిరాస్తులు డబ్ల్యూసీటీఎల్ - జీఈసీఎల్ - ఎంఎస్ఎంఇ సదుపాయం(4847808000000049) ద్వారా రూ.1,50,000లకు తనఖా ఉంచడమైనది. తేది: 09.08.2023 నాటికి బకాయి మొత్తం రూ.74,865.66 తదుపరి వడ్డీతో సహా.

వ.నెం.	ఋణగ్రహీత పేరు	పరిధి వివరం	తేది: 31.07.2023 నాటికి బకాయి
1	మెస్సర్స్ ఇండియా సిల్క్స్ (4847280000000069)	SOD-RE	Rs. 10,97,653.92
2.	మెస్సర్స్ సర్కార్ సిల్క్స్ హౌస్ (4847280000000071)	SOD-RE	Rs.10,86,150.47

ప్రదేశం : పుత్తూరు
తేది : 18.10.2023
సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

కరూర్ వైశ్యా బ్యాంక్ (Karur Vysya Bank)
డివిజనల్ కార్యాలయం, డోర్ నెం.6-8-1250,మొదటి అంతస్తు, ప్రియా టవర్స్, ఎన్జీఓస్ కాలనీ, కె.టి.రోడ్డు, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి- 517501

స్వాధీనతా ప్రకటన, (స్థిరాస్తి కోసం)
సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002(రూల్ 8(1)) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం,2002 (చట్టం: 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించు కుంటూ ది **కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **25.05.2023** తేది గల డిమాండ్ నోటీసు జారీ చేసి ఋణగ్రహీత
1) **మెస్సర్స్ శ్రీ సమర్థ్ సాయి గ్రానైట్స్** ప్రొప్రయిటర్ శ్రీమతి స్వాతి గట్టు,145-13సి. అర్థల గ్రామం, పాలూరు పంచాయతీ, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ ... ఋణగ్రహీత
2) **శ్రీమతి స్వాతి గట్టు,** భర్త వెంకటేశ్ బాబు ఎద్దల, డి.నెం.13-1-245, ప్లాటు నెం.183, కాకాతీయ రెసిడెన్సీ మోతీనగర్, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ ... ప్రొప్రయిటర్
3) **శ్రీ వెంకటేశ్ బాబు ఎద్దల,** తండ్రి క్రిష్ణారెడ్డి ఎద్దల, డి.నెం.2-734/5, శాంతి నగర్, కొంగారెడ్డిపల్లి, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ - 517001 ... గ్యారంటారు
4) **శ్రీ క్రిష్ణారెడ్డి ఎద్దల,** తండ్రి ఎద్దల దొరస్వామిరెడ్డి, డి.నెం.22/1135/2డి/1, 1వ అంతస్తు, వంకాయలరెడ్డి వీధి, కొంగారెడ్డిపల్లి, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ ...గ్యారంటారు/ జీపీఏ హోల్డరు
వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తం **రూ.11,80,910.00పై (అక్షరాల పదకొండు లక్షల ఎనభై వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే)** లను + దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.
ఋణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని నిబంధన 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **18.10.2023** తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా తేది:30.09.2023 నాటికి **రూ.6,44,108.04పై (అక్షరాల ఆరు లక్షల నలభైనాలుగు వేల ఒక వంద ఎనిమిది రూపాయల నాలుగు పైసలు మాత్రమే)** లను + తేది: 01.10.2023 నాటి నుండి దానిపై తదుపరి వడ్డీ+ ఖర్చులు కలిపి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 క్రింద ఋణగ్రహీత తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు

స్థిరాస్తి వివరణ
షెడ్యూలు-ఎ (తనఖాలో వున్న ఆస్తుల వివరములు)
ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, చిత్తూరు, పాలూరు గ్రామ పంచాయతీ, అరతల రెవిన్యూ గ్రామంలోని పారిశ్రామిక భూమి మరియు బిల్డింగ్ శ్రీమతి గట్టు స్వాతి పేరున వున్నది.
ఐటంనెం.1: సర్వేనెం.145/1 లోని ఎ.1.12 సెంట్లులో ఎ.0.56 1/2 సెంట్లు లేదా 0.226 హెక్టార్ల భూమికి హద్దులు: **తూర్పు:** ఎం.జయరాములు నాయుడు మరియు హరిప్రసాద్ భూములు, **దక్షిణం:**శ్రీమతి జి.స్వాతి కొనుగోలు చేసిన ఎస్.బి.నెం.145/1సిలోని దిగువ తెలిపిన ఐటంనెం.2లోని భూములు, **పడమర:** రేవతి భూమి, **ఉత్తరం:** రాజగోపాల్ నాయుడు భూమి మరియు కమ్మపల్లికి పోవు ప్రస్తుతపు 30అ. వెడల్పు రోడ్డు
ఐటంనెం.2: సర్వేనెం.145/3సి లోని ఎ.1.12 సెంట్లులో ఎ.0.22 సెంట్లు లేదా 0.226 హెక్టార్ల భూమికి హద్దులు: **తూర్పు:** ఎం.జయరాములు నాయుడు భూములు, **దక్షిణం:** ఎం.లక్ష్మీదేవి మరియు ఇతరుల వద్దనున్న భూమి, **పడమర:** రేవతి భూమి **ఉత్తరం:** పైన తెలిపిన ఐటంనెం.1లోని సర్వేనెం.145/1లోని జి.స్వాతి భూమి
షెడ్యూలు-బి (తనఖాలో వున్న ఆస్తుల వివరములు)
ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, చిత్తూరు మండలం & మున్సిపాలిటీ, నెం.76 కట్టమంచి గ్రామం, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ వారిచే ఎల్.పి.నెం.60/2002 గా అప్రూవల్ పొంది సర్వేనెం.360,361,373,375,376,377/1, 374 & 367 నందు వేసిన నీమ్ గార్డెన్ లేఔట్‌లోని ప్లాటు నెం.100 గల 1930చ.అ. విస్తీర్ణంలో **శ్రీమతి గట్టు స్వాతి** పేరున వున్న నివాసయోగ్యమైన ఖాళీ భూమి. హద్దులు: **తూర్పు:** కె.కవిత నరసింహన్ యొక్క ప్లాటు నెం.101, **దక్షిణం:** పుత్తూరు బైపాస్‌రోడ్డు, **పడమర:** మెస్సర్స్ నీమ్ గార్డెన్స్ (రిజిష్టర్డ్) వారి వద్దనున్న ప్లాటు నెం.99, **ఉత్తరం:** మెస్సర్స్ నీమ్ గార్డెన్స్ (రిజిష్టర్డ్) వారి వద్దనున్న ప్లాటు నెం.94
షెడ్యూలు-సి (తనఖాలో వున్న ఆస్తుల వివరములు)
తనఖాలో వున్న మొత్తం చరాస్తులు (ప్రస్తుత మరియు భవిష్యత్తు)
గమనిక: పైన తెలిపిన షెడ్యూలు-ఎ, బి లోని ఆస్తులు ఋణ జీఇసీఎల్ ఖాతానెం. 1401809000000121 కు తనఖా పెట్టియున్నారు. ఇందున తేది: 05.10.2023 నాటికి రూ.3,89,183.05 పై బకాయి వున్నది.

ప్రదేశం : చిత్తూరు
తేది : 18.10.2023
సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ఆఫర్స్..అదుర్స్..!

- జిల్లాలో దసరా సందడి
- పండుగ వేళ వస్తువుల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్న ప్రజలు
- డిస్కౌంట్లు, బహుమతులతో ఆకట్టుకుంటున్న దుకాణదార్లు
- కస్టమర్లతో కిటకిటలాడుతున్న షాపులు


ఎలక్ట్రానిక్ షాపుల్లో కొనుగోలుదారుల రద్దీ


జ్యువెలరీ షాపులో..


వస్త్ర దుకాణంలో..

చిత్తూరు రూరల్ : దసరా ఆఫర్లతో జిల్లా వ్యాప్తంగా పలు షాపులు కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా మొబైల్స్, ఎలక్ట్రానిక్, వస్త్ర, బంగారు దుకాణాలు, షాపింగ్ మాల్స్‌లో ఆఫర్లు జోరందుకుంటున్నాయి. ఆన్‌లైన్ అమ్మకాలకు దీటుగా బంపర్ ప్రైజ్‌లను ప్రకటిస్తున్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రకటనలను గుప్పిస్తున్నాయి. దీంతో షాపులన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.

బంపర్ సేల్స్

దసరా ఆఫర్లతో జిల్లాలోని దుకాణాల్లో సేల్స్ ఊపందుకున్నాయి. కొన్ని ఎలక్ట్రానిక్ షాపుల్లో ఏ వస్తువు కొనుగోలు చేసినా ఐరన్ బాక్స్, స్మార్ట్ వాచ్, హెడ్‌సెట్స్ వంటివి ఉచితంగా అందిస్తున్నారు. వస్త్ర దుకాణాల్లో సైతం ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్లతో కస్టమర్లను ఉత్సాహపరుస్తున్నారు. జ్యువెలరీ షాపుల్లో అయితే కొనుగోలు స్థాయి మేరకు గిఫ్ట్ ఓచర్లు, 10శాతం అడ్వాన్స్ చెల్లింపుతో నగలకు ఇన్సూరెన్స్, తరుగులో తగ్గింపులు ఇస్తున్నారు. ద్విచక్రవాహనాల షోరూమ్‌లలో రూ.2వేల నుంచి రూ.4వేల క్యాష్ బ్యాక్, ఉచితంగా హెల్మెట్, ఎక్స్‌ట్రా ఫిట్టింగ్ చార్జీల్లో డిస్కౌంట్‌లతో కస్టమర్ల మనసు దోచుకుంటున్నారు. పెద్ద పెద్ద మాల్స్‌లో సైతం దసరా ఆఫర్ల పరంపరను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌కు దీటుగా దుకాణాల్లో ఆఫ్‌లైన్ సేల్స్ అద్భుతంగా సాగుతున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో ఆఫర్లు ముగియనున్నందున కొనుగోలుదార్ల సందడి రోజురోజుకూ పెరుగుతోంది.

ఒకటి కొంటే మరొకటి ఉచితం.. ఈఎంఐలో ఒక నెల రీఫండ్.. జీరో డౌన్ పేమెంట్.. డోర్ డెలివరీ.. అదనపు వారెంటీ.. కచ్చితమైన డిస్కౌంట్.. ప్రతి కొనుగోలుపై బహుమతులు.. ఇలా ఏ దుకాణం ఎదుట చూసినా దర్శనమిస్తున్న ఆఫర్ బోర్డులకు ప్రజలు ఆకర్షితులవుతున్నారు. దసరా సందర్భంగా వివిధ షాపులు.. మాల్స్ నిర్వాహకులు బంపర్ ప్రైజ్‌ల పేరిట కస్టమర్లను ఆకట్టుకుంటున్నారు. తక్కువ ధరకే వస్తువులను విక్రయిస్తామంటూ ప్రకటనలతో హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలోనే కొనుగోలుదారులు సైతం ఆయా దుకాణాలకు పోటెత్తుతున్నారు.

జిల్లా సమాచారం	
ఎలక్ట్రానిక్ షాపులు :	275
మొబైల్ దుకాణాలు :	457
షాపింగ్ మాల్స్ :	09
జ్యువెలరీ షాపులు :	59
వస్త్ర దుకాణాలు :	57
ద్విచక్ర వాహనాల షోరూమ్‌లు :	45
ఇతర షాపులు :	2వేలకు పైగా

నేడు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న గవర్నర్


గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుమల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. శనివారం రాత్రి ఆయన తిరుమలకు చేరుకోగా.. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి రచన అతిథి గృహం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్‌కు దర్శనం ఏర్పాట్లు చేశారు.

కలుషిత ఆహారం తిని అస్వస్థత


బాధితులను పరిశీలిస్తున్న డీఐఓ రవిరాజు

చిత్తూరు రూరల్: గుడిపాల మండలం చిత్తపార గ్రామంలో బుధవారం ఓ ఇంట్లో నిర్వహించిన కార్యక్రమంలో భోజనం చేసిన వారందరూ అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్ పాయిజన్ కారణంగా వాంతులు విరేచనాలతో 15 మంది చిత్తూరు జిల్లా ఆస్పత్రిలో చేరారు. బాధితుల్లో ఇద్దరు రుయాకు, మరో ఇద్దరు సీఎంసీకి వైద్యులతో రెఫర్ చేయించుకున్నారు. మిగిలిన వారిని డీఐఓ రవిరాజు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎవరికీ ప్రాణాపాయం లేదని, ప్రస్తుతం కోలుకుంటున్నారని వెల్లడించారు.

హోరాహోరీగా ఖోఖో పోటీలు


లీగ్ మ్యాచ్‌లో గెలుపొందిన జిల్లా జట్టుతో పీడీలు, పీఈటీలు

యాదమరి: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో మూడు రోజులగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల ఖోఖో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. మొత్తం 13 ఉమ్మడి జిల్లాల నుంచి జట్లు హాజరయ్యాయి. శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌ల్లో 30 జట్లకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారంతో పోటీలు ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్‌బాబు చేతులమీదుగా బహుమతులు అందించనున్నట్లు వివరించారు.

నీస్నేహం.. ఇక రాదు అనీ..


కేక్ కట్ చేస్తున్న అనిల్ మిత్రబృందం (ఇన్‌సెట్) అనిల్ ఫ్లెక్సీ

పలమనేరు : చిన్నప్పటి నుంచి తోడుగా నిలిచిన స్నేహితుడు మరణించి రెండేళ్లు గడిచినా అతడి స్మృతులను వారు మరువలేదు. పదోతరగతి చదివే రోజుల్లో తమ ఫీజు సైతం కట్టి అండగా నిలిచిన మిత్రుడి జ్ఞాపకాలను వారు గుర్తుచేసుకుంటూనే ఉన్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి తమకు ఎంతో ఆత్మబంధువు అనిల్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అనుకుంటూ పలమనేరులోని రంగాపురంలో మిత్రుడి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచి అనిల్ తమకు అన్ని విధాలుగా సాయం చేసేవాడని తెలిపారు. ఎవరికి కష్టమొచ్చినా తానున్నానంటూ ముందుకు వచ్చేవాడన్నారు. గుంటూరులో సీఏ చదువుకునేవాడని, 2021 మే 23వ తేదీన బైక్‌పై పలమనేరుకు వస్తూ మార్గం మధ్యలో నెల్లూరు వద్ద రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక అప్పటి నుంచి ఏటా తమ స్నేహితుడి జయంతిని జరుపుకుంటున్నామని వెల్లడించారు. అనిల్ తండ్రి టైలర్ సూరి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ ఆశలన్నీ పిల్లలపైనే పెట్టుకుంటారని, వారి జీవితంలో విషాదం మిగిల్చకూడదన్నారు. ముఖ్యంగా బైక్‌లపై వెళ్లేప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.

ట్రాక్టర్ బోల్తా : 8 మందికి గాయాలు



పెనుమూరు (కార్వేటినగరం) : మండలంలోని కలిగిరి కొండపై శనివారం ట్రాక్టర్ బోల్తా పడి 8మంది గాయపడ్డారు. వివరాలు.. జీడీనెల్లూరు మండలం కొత్తకాల్వ పంచాయతీ బట్టుకండ్రిగకు చెందిన 30మంది ట్రాక్టర్‌లో కలిగిరి కొండకు వెళ్లారు. వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. రెండో మలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను 108లో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. యశ్విని(17) పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం సీఎంసీకి తీసుకెళ్లారు.

క్షతగాత్రులకు మెరుగైన చికిత్స


గాయపడిన వారికి చికిత్స అందిస్తున్న వైద్యులు

చిత్తూరు రూరల్: పెనుమూరు మండలం కలిగిరి కొండ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన వారికి చిత్తూరు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిని జీడీనెల్లూరు అధికారులు పరిశీలించారు.

కల్వర్టును ఢీకొన్న కారు

- ఇద్దరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు


నుజ్జునుజ్జయిన కారు


అక్కడికక్కడే మృతి చెందిన రవి

చంద్రగిరి: కల్వర్టును కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలపాలైన ఘటన శనివారం రాత్రి పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి ముంగళిపట్టు సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... చిత్తూరు సమీపంలోని కొండమిట్టకు చెందిన ప్రభాకర్ తన స్నేహితులు రవి, ఇర్షద్‌తో కలసి వ్యక్తిగత పనులపై టీఎస్12 ఎం7491 స్విఫ్ట్ డిజైర్ కారులో తిరుపతికి వెళ్లారు. శనివారం రాత్రి తిరిగి చిత్తూరుకు వస్తున్న క్రమంలో ముంగళిపట్టు సమీపంలో జాతీయ రహదారి ఆనుకుని ఉన్న కల్వర్టును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో రవి అక్కడికక్కడే మృతి చెందగా, ఇర్షద్, కారు నడుపుతున్న ప్రభాకర్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో తిరుపతి రుయాకు తరలించారు. చికిత్స పొందుతూ ఇర్షద్ మరణించాడు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ ఢీకొని విద్యార్థి మృతి

చౌడేపల్లె : పరికిదొన మార్గంలోని డంపింగ్ యార్డు వద్ద శనివారం ట్రాక్టర్ ఢీకొని ఓ విద్యార్థి మృతి చెందాడు. వివరాలు.. చౌడేపల్లె సంతగేటు వద్ద నివసిస్తున్న పెద్దరెడ్డెప్ప కుమారుడు పి.శ్రీనివాసులు పదోతరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో తన చిన్నాన్న కుమారుడు, 9వ తరగతి విద్యార్థి సంతోష్‌తో కలిసి పరికిదొనలో వాలీబాల్ ఆడేందుకు బైక్‌పై వెళ్లాడు. సాయంత్రం తిరిగి ఇంటికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. దీంతో ఇద్దరూ గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సపొందుతూ శ్రీనివాసులు మరణించాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పుంగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

















అమర వీరులకు జోహార్లు




అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం, కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న డెప్యూటీ సీఎం నారాయణ స్వామి

- ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

తిరుపతి క్రైమ్: పోలీసుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని డెప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. తిరుపతిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన అమరవీరుల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు చేస్తున్న త్యాగాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మనందరి కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకోవడం మన విధి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన వారికి అందించే పరిహారం, కారుణ్య నియామకాలు, హోంగార్డుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారిని స్మరించుకోవడం అనేది గొప్ప కార్యక్రమమన్నారు.

21 నుంచి ఫ్లాగ్‌డే వేడుకలు

విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన వారికి ప్రతి ఏటా అక్టోబర్ 21న వారి త్యాగాన్ని స్మరించుకోవడం మన కర్తవ్యమని ఎస్పీ పరమేశ్వరరెడ్డి తెలిపారు. జిల్లాలో అమరులైన ఐదుగురు పోలీసుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాల సంస్మరణలో భాగంగా ఈ నెల 21 నుంచి 31 వరకు ఫ్లాగ్ డే వేడుకలు నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయన్నారు.

ఆత్మీయ సత్కారం

అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా అడిషనల్ ఎస్పీ వెంకట్రావు దేశవ్యాప్తంగా అమరులైన 188 మంది పోలీసుల పేర్లను చదువుతూ అమర వీరుల స్తూపం వద్ద ఘన నివాళులర్పించారు. తదనంతరం అమరులైన పోలీసు కుటుంబాలను ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి, నగరపాలక కమిషనర్ హరిత పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

తిరుపతి క్రైమ్: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన అమర వీరుల దినోత్సవంలో ఆయన పాల్గొని, పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 75 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి ఏ రోజైనా మీరు చూశారా? అని ప్రశ్నించారు. సీఎం రాష్ట్రంలో మౌలిక సదుపాయాలతో కూడిన ఇళ్లు నిర్మించి ఇస్తున్నారన్నారు. చంద్రబాబు నేడు లాయర్లకు మాత్రమే రోజుకు రూ.25 కోట్లు ఖర్చు పెడుతున్నారని, ఈ డబ్బంతా ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు వెంకటరావు, కులశేఖర్, విమల కుమారి, రాజేంద్ర, లక్ష్మీనారాయణ రెడ్డి, డీఎస్పీ లో సిబ్బంది పాల్గొన్నారు.



దినకర..శుభకర!




చంద్రప్రభ వాహనంపై కల్యాణ వెంకన్న చిద్విలాసం, సూర్యప్రభ వాహనంపై శ్రీమన్నారాయణుడు

- వైభవంగా కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు
- సూర్య, చంద్ర ప్రభలపై విహరించిన స్వామివారు

తిరుపతి రూరల్: తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం శ్రీనివాసుడు సూర్యప్రభ వాహనంపై గోవర్ధనగిరిదారుని అలంకరణలో ప్రకాశించారు. సరిగ్గా 7.45 గంటలకు స్వామి వారిపై సూర్య కిరణాలు పడడంతో ఆలయ అర్చకులు హారతులు ఇవ్వగా భక్తుల గోవిందనామ స్మరణలతో మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి చంద్రప్రభ వాహనంపై కల్యాణ వెంకన్న భక్తులను కటాక్షించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు రథోత్సవం

బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆదివారం రథోత్సవం వైభవంగా జరగనుంది. ఉదయం 6 గంటలకు స్వామి వారు రథారోహణం చేసి మాడ వీధుల్లో విహరించనున్నారు. అనంతరం రాత్రి అశ్వ వాహనంపై భక్తులను శ్రీవారు కటాక్షించనున్నారు.

కల్యాణ వెంకన్నకు సారె

మండలంలోని గాంధీపురం గ్రామపంచాయతీ ప్రజలు స్వామి వారికి పట్టు వస్త్రాలు, 2,116 కిలోల పండ్లు సమర్పించారు. వారికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్వాగతం పలికారు. గాంధీపురం సర్పంచ్ కట్టమంచి లక్ష్మిసెల్వం, మాస్ అధ్యక్షుడు జ్ఞానశేఖర్‌రెడ్డి, శంకర్‌బాబు, దయాల్, శివ, దాము, చలపతి పాల్గొన్నారు.



సారె తీసుకొస్తున్న గాంధీపురం వాసులకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి







న్యూస్‌రీల్

కిక్కిరిసిన కాణిపాకం



భక్తులతో నిండిన క్యూ

కాణిపాకం(యాదమరి):కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి భక్తులు శనివారం పోటెత్తారు. వేకువ నుంచే పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో క్యూలు నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయాధికారులు ఏర్పాట్లు చేశారు.

ట్రాన్స్‌కోలో సేవాలోపంపై నివేదిక

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి జిల్లాలోని ట్రాన్స్‌కో వినియోగదారులకు జరిగిన సేవాలోపానికి గాను ఎస్‌ఓపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) నిబంధనలు పాటించనందుకు రూ.23,90,950లను ఏఈల వేతనాల నుంచి రికవరీ చేయాలని ఏపీఈఆర్సీకి నివేదిక పంపించారు. ఈ క్రమంలో 3,468 సర్వీసులకు ఈ మొత్తం చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు



మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు

నగరి : పట్టణంలోని కేవీకే మైదానంలో ఆదివారం నుంచి 8వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు మంత్రి ఆర్కే రోజా చేతులమీదుగా టోర్నీకి శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే 13 జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్‌లు పట్టణానికి చేరుకున్నారు. మంత్రి రోజా సహాయ సహకారాలతో పోటీలను జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో క్రీడాకారులు, కోచ్‌లకు విడివిడిగా వసతి కల్పించారు. టోర్నీ ఏర్పాట్లలో అసోసియేషన్ సభ్యులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సభ్యులు, పీడీలు, పీఈటీలు నిమగ్నమయ్యారు. క్రీడాకారులు తమ ప్రాక్టీస్‌ను మొదలు పెట్టారు. మంగళవారంతో పోటీలు ముగియనున్నాయి. విజేతలుగా నిలిచినవారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికకానున్నారు.

సాటి లేనివి పోలీసు సేవలు



అమర వీరులకు నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చిత్తూరు అర్బన్: ప్రజల ధన, మాన, ప్రాణాలు, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు సాటిలేనివని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు స్పష్టం చేశారు. పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా శనివారం చిత్తూరులోని ఆర్ముడు రిజర్వు మైదానంలో అమర వీరుల స్థూపానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, ఎస్పీ రిషాంత్‌రెడ్డితో కలిసి ఆయన నివాళులర్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ పోలీసులు లేని సమాజాన్ని ఊహించడం కూడా సాధ్యం కాదన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని వెల్లడించారు. ఎస్పీ రిషాంత్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు విధులు అనే సవాళ్లతో కూడినవన్నారు. ఇటీవల పుంగనూరులో జరిగిన అల్లరి మూకల విధ్వంసకాండలో 50 మందికి పైగా పోలీసులు గాయపడినా సహనంతో ఉన్నారని గుర్తు చేశారు. అమరవీరుల దినోత్సవ నేపథ్యాన్ని జిల్లా అటవీశాఖ అధికారి చైతన్యకుమార్‌రెడ్డి వివరించారు. అనంతరం అధికారులు, నేతల చేతుల మీదుగా అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. స్మరణ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు సుధాకర్, లక్ష్మి, నాగేశ్వరరావు, డీఎస్పీలు శ్రీనివాసమూర్తి, రవికుమార్, శ్రీనివాసులు రెడ్డి, బాబుప్రసాద్, శ్రావణ్‌కుమార్, విష్ణురఘువీర్, మురళీధర్, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

చిత్తూరు రూరల్: ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందం అధికారి శ్రీనివాసరాజు ఆదేశించారు. శనివారం చిత్తూరులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఈ మేరకు ఆయన సమీక్షించారు. వారం నుంచి జిల్లా ఆస్పత్రి, సీహెచ్‌సీ, పీహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాలపై సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. సర్వేలో ప్రైవేటు ఆస్పత్రుల్లోనే ప్రసవాలు అధికంగా జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావాలని సూచించారు. మాతాశిశు మరణాల నివారణకు కృషి చేయాలని కోరారు. రోగుల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు సేకరించి, ఆ మేరకు వైద్య సేవలను మెరుగు పరచుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి, డీసీహెచ్‌ఎస్ రాజశేఖర్‌రెడ్డి, డీఐఓ రవిరాజు, టీబీ అధికారి వెంకట ప్రసాద్, డీపీఎంఓ హర్షవర్ధన్, అధికారులు సందీప్, సుదర్శన్, శిరీష, శ్రీనివాసులు పాల్గొన్నారు.

భేషుగ్గా ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సీ ప్రక్రియ



సూచనలిస్తున్న జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రాఘవేంద్ర

రేణిగుంట: తిరుపతి జిల్లాకు సంబంధించి ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సీ ప్రక్రియ నిబంధనల మేరకు పక్కాగా జరుగుతోందని జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వీ.రాఘవేంద్ర తెలిపారు. ఆయన శనివారం రేణిగుంటలోని ఈవీఎం గోడౌన్‌లో జరుగుతున్న ఎఫ్‌ఎల్‌సీ ప్రక్రియను కలెక్టర్ వెంకటరమణారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రక్రియపై భెల్ ఇంజినీర్లకు పలు సూచనలిచ్చారు. ఈవీఎంల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈవీఎంల నోడల్ అధికారి కోదండరామిరెడ్డి, రేణిగుంట తహసీల్దార్ ఉదయ్‌సంతోష్, ఎన్నికల తహసీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పబ్లిక్, సప్లిమెంటరీలో ఫెయిలైన అభ్యర్థులు ఫీజు చెల్లించేందుకు ఈనెల 31వ తేదీ వరకు గడువు పెంచినట్లు డీఈఓ డాక్టర్ వీ.శేఖర్ తెలిపారు. ఫెయిలైన అభ్యర్థులు పరీక్షా ఫీజును ఏపీటీ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా పేమెంట్ గేట్‌వే లింక్ ద్వారా చెల్లించాలని తెలిపారు. అలాగే వీరికి స్టడీ సెంటర్‌లో క్లాసులకు హాజరయ్యేందుకు అవకాశం కల్పించారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

శ్రీవారి దర్శనానికి 6 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 8 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 69,821 మంది స్వామివారిని దర్శించుకోగా 26,098 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.2.27 కోట్లు సమరిృంచారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 6 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

నవంబర్ 3న 'అచీవ్‌మెంట్ సర్వే'



మాట్లాడుతున్న డీఈఓ విజయేంద్రరావు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా నవంబర్ 3వ తేదీన స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వేను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు డీఈఓ విజయేంద్రరావు తెలిపారు. శనివారం డీఈఓ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఎంపిక చేసిన 1,113 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సర్వే పరీక్ష జరుగుతుందన్నారు. ఆయా పాఠశాలల్లో 3,6,9 తరగతుల విద్యార్థులకు పరీక్ష నిర్వహించి సంబంధిత పత్రాలను రాష్ట్ర విద్యాశాఖకు పంపనున్నట్లు వెల్లడించారు. అందుకే ముందస్తుగా విద్యార్థులకు ఎస్‌సీఈఆర్‌టీ జారీచేసిన మోడల్ ప్రశ్నపత్రాలతో ప్రాక్టీస్ చేయిస్తున్నట్లు చెప్పారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా సమీపంలోని డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు కూడా ముందస్తు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

కనకదుర్గమ్మకు పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రాలు తీసుకెళుతున్న కాణిపాకం ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు దంపతులు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయం తరపున విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు. శనివారం ఈ మేరకు పట్టువస్త్రాలు తీసుకువచ్చిన ఆలయ కమిటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు దంపతులకు దుర్గగుడి చైర్మన్ రాంబాబు, ఈఓ రామారావు స్వాగతం పలికారు. అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించి జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కాణిపాకం ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, హరిమాధవ రెడ్డి పాల్గొన్నారు.

17 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



పట్టుపడిన ఎర్రచందనం దుంగలతో అటవీశాఖ సిబ్బంది

రాపూరు: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, తెగచర్ల గ్రామ సమీపంలోని అడవిలో శుక్రవారం అర్ధరాత్రి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన 17 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు రాపూరు అటవీశాఖ రేంజర్ రవీంద్రబాబు తెలిపారు. ఆయన కథనం.. జిల్లా అటవీశాఖ అధికారికి ముందుగా అందించ సమాచారం మేరకు జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు, రాపూరు, నెల్లూరు రేంజ్‌లో అటవీశాఖ అధికారులను అప్రమత్తం చేశాం. పోరుమామిళ్ల నుంచి ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా చేస్తున్నట్టు సమాచారం అందడంతో అన్ని చెక్‌పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేశాం. అందులో భాగంగా శుక్రవారం రాత్రి రాపూరు మండలం, తెగచర్ల గ్రామ సమీపంలో అడవిలోకి కారు వెళ్లినట్లు గుర్తించాం. ఆ ప్రాంతంలో అటవీశాఖ సిబ్బంది నిఘా ఉంచారు. సోమశిల జలాశయం బాక్ వాటర్ వద్ద నుంచి తీసుకువచ్చిన ఎర్రచందనం దుంగలను కారులో ఎక్కించేందుకు సిద్ధం చేస్తుండగా అటవీశాఖ సిబ్బంది ఒక్కసారిగా వారిని చుట్టుముట్టడంతో స్మగ్లర్లు రాళ్లతో దాడీ చేస్తూ అడవిలోకి పారరయ్యారు. అందులో తమిళనాడుకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు రేంజర్ తెలిపారు. 17 ఎర్రచందనం దుంగలు, కారు, రెండు మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన ఎర్రచందనం విలువ దాదాపు రూ.5 లక్షలు ఉంటుందని తెలిపారు. దాడుల్లో అటవీశాఖ సిబ్బంది వరప్రసాద్, బాలాజీ, ప్రవీణ్, నాగులు, బాగ్యరాజు, వెంకటేశ్వర్లు, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE

■ టాటా 2518, 2020/2021 మోడల్ ఎసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్. 93921 21613 / 93462 22352

COACHING

■ PES SAINIK AND NAVODAYA ACADEMY. Short Term Coaching for Sainik & Navodaya Exams now in our Chittoor, New batch Starts from 26.10.2023. 9494748807, 9640728807.

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc). BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION

■ ఒకే సం.లో 10వ తరగతి/ఇంటర్మీడియట్. కేవలం 5 పేపర్లతో పూర్తి చేసుకునే అవకాశం. (MPC, BiPC, M.BiPC, CEC). Exams: March 2024. ✆ 8247457565.

Real Estate

■ శ్రీకాళహస్తి సమీపంలో 80 ఎకరాల మామిడి తోట పొలం కలదు. ఇందులో 22సెంట్లు రూ 14 లక్షలు మాత్రమే, హామీ ఇవ్వబడిన ప్రకారము నెలవారీ రూ.10,000/-(5సంవత్సరాలు) రాబడిని పొందండి. 80192 77811 కి కాల్ చేయండి.

FLATS FOR SALE

■ తిరుపతి, కపిలతీర్థం దగ్గరలో NGO's కాలనీలో కొత్త అపార్ట్మెంట్ Ready to Occupy, 2 BHK నందు ఫ్లాట్‌లు అమ్మకానికి కలదు. నో బ్రోకర్ pls ✆ 9666821667

■ రెహాన్సీ రెసిడెన్సీ శ్రీ చైతన్య కాలేజ్ ఎదురుగా, పాడిపేట, తిరుపతి రూరల్ 2 BHK, 1250 Sqft (New Construction)తూర్పు/పడమర ఫేసింగ్ Flatsఅమ్మబడును. 9849458804, 8919950865.

■ Rs.2500/- Sqft, 2 BHK, East Facing, Tiruchanur, Newly Construction, Car Parking, 100% Vasthu, Contact Cell: 7095701056.

■ Rs.4500/- Sqft, 2 BHK with Wood Work, Car Parking, Near SBI Training Centre, Tirupati, Ready to Occupay, 100% Vasthu, Contact Cell: 7095701056.

■ East Face 3BHK Flats with 100% Vasthu, Wood Work Completed, Ready for Occu pation, @ New Balaji Colony, Tirupati, Rs. 3950 per Sq.ft. Ph : 9959900450, 9177344303

■ Flat Bearing No. 202 (A,B & C) 990 sq. fts. Is for Sale at Chalapthi Towers" 2 Floor, D.No. 19-9-3/A3 202, Adjacent No. IOC Petrol Station, Ramanuja Circle, Thiruchanoor Road, Tirupati. Cont: 9849151297.

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apart ments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003.

HOUSE FOR SALE

■ తిరుపతి, చెర్లోపల్లి జంక్షన్, మెయిన్ రోడ్డుకు దగ్గర, 2వ ఇల్లు వెస్ట్ ఫేసింగ్ G+2 కొత్తగా నిర్మించిన ఇల్లు అమ్మబడును. 9490714177, 8074151147.

LAND FOR SALE

■ మనుబోలు మండలం, చెర్లోపల్లి గ్రామం దగ్గర 16 ఎకరాల వ్యవసాయ భూమి (సం॥ 3 పంటలు) అమ్మకానికి కలవు. సంప్ర: 9444 444 642

■ పలమనేరు పట్టణం లోపలి నుంచి వెళ్ళుతున్న Bangalore-Chennai Express High Way ప్రక్కన గల 40 సెంట్ల భూమి అమ్మకమునకు కలదు.9989414021, 9094488962.

PLOTS FOR SALE

■ శ్రీ పద్మావతినగర్ బేబెట్ తిరుచానూరు, పాడిపేట HP గ్యాస్ గోడౌన్ ప్రక్కన సౌత్ వెస్ట్ కార్నర్ 41.5x60(69.16)అం. ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్. 9885430384, 9966248877.

■ Vaishnavi Temple City, తిరుపతికి అతి దగ్గరలో Airport TCL కంపెనీకి అతి దగ్గరలో పాపానాయుడుపేట, G-పాలెం దగ్గర అతి తక్కువ ధరకు కొన్ని ప్లాట్స్ మాత్రమే కలవు. ఆదివారం Site-Mela సంప్ర: 62817 88850, 98851 56705.

■ తిరుపతి, మహిళా విశ్వవిద్యాలయం ఎదురుగా M.R.పల్లి,శ్రీకృష్ణ నగర్,33"అ. రోడ్డుకు తూర్పు ముఖం 90 అం. ఖాళీ జాగా అమ్మకమునకు కలదు.✆ 9849102272.

■ చిత్తూరు-కాణిపాకం రోడ్ సంతపేట Govt. హైస్కూల్ ట్యాంక్ ఎదురుగా మెయిన్ రోడ్డుకు సౌత్ ఫేస్‌కల్గిన1330Sqft కమర్షియల్ ప్లాట్, Sqft 4,000, నో బ్రోకర్స్. 9490705060.

■ నాయుడుపేట నుండి 4 కి.మీ దూరంలో 120 ఎకరాల హై వెంచర్‌లో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన తుడా అప్రూవల్ ప్లాట్లు కలవు. 1Sqft 375 రూ. మాత్రమే. ✆ 9966066111.

■ తిరుపతి తొండవాడ హైవే కమర్షియల్ ప్లాట్ 33x55 శ్లోక బిర్లా స్కూల్ Opp. బెంగళూరు-చెన్నై హైవేకి అమ్మబడును. సంప్ర: 9701777456, 9908446711.

■ రేణిగుంట దగ్గర వెంటనే ఇల్లు కట్టుకునేందుకు తూర్పు/వెస్ట్ ఫేసింగ్ 100% వాస్తు ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. అంకణం 30000 రూ. మాత్రమే. రామకృష్ణారెడ్డి. ✆ 8688184772, 9533763135

■ పూడి Railway Station కి దగ్గర్లో TTD ఉద్యోగుల ఇండ్ల స్థలములకు దగ్గర్లో ఓపెన్ ప్లాట్స్ లభించును. రూ.1 అం. 50వేలు. ✆ 8639604626.

■ తిరుచానూరు Edify స్కూల్ దగ్గర్లో 50 అం. తూర్పు ముఖం కల్గిన ప్లాట్ అమ్మబడును. (No Broker) రూ.70 లక్షలు(Negotiable) ✆ 8639604626.

RENT/ LEASE

■ 1000 Sft, 1st Floor, fully commercial Area, Parking space Aval., Suitable for Hospitals showrooms, Hostels, Banks, Offices, MNC company office, T.K. Street, Tirupathi. Cont: 6305511573.

TOLET

■ తిరుపతి, అమరావతి నగర్, M.R. పల్లి సర్కిల్ దగ్గర 2 BHK గ్రౌండ్ ఫ్లోర్, నార్త్ ఈస్ట్ ఫ్లాట్ బాడుగకు కలదు. 24 Hours Water. సంప్ర ✆ 9849321716

■ తిరుపతి, Flat No.107, B.Block మహాలక్ష్మి రెసిడెన్సి, నారాయణపురం,3 BHK ఫ్లాట్, కార్ పార్కింగ్ కలిపి బాడుగకు ఇవ్వబడును.✆ 9110312739, 9492379929.

■ పెద్దకాపు వీధి నందు ఫస్ట్‌ఫ్లోర్ ఇంటిలో సింగిల్ బెడ్‌రూం (1BHK) @ Rs.5500/- అద్దెకు కలదు. For Family or Bachelor's. ✆ 8919737884, 9908836611.

■ తిరుపతి, పెద్దకాపు వీధి, గ్రూప్ థియేటర్స్ దగ్గర 8x10 అడుగుల షాప్ బాడుగకు కలదు. సంప్రదించండి సెల్.78933 22451.

■ సాయి ఆర్కేడ్, Air బైపాస్ రోడ్,నియర్ అన్నమయ్య సర్కిల్, తిరుపతి, ప్రతిఫ్లోర్ 1900 Sqft ,1st, 2nd, 3rd ఫ్లోర్స్ ఇన్స్టిట్యూషన్స్, ఆఫీసులకు. ✆ 9908837019.

■ Manohari Residency, B-Block 2 BHK Flats available, Air Bypass Road, Tirupati, Opp. to Chillies Restaurant. ✆ 9441043476.

■ Ground Floor 2250Sft 1st Floor 1250Sft and Godown 2500 Sft Beside Royal Enfield Show Room Suitable for Show Rooms, Offices, Renigunta Road, Tirupati, ✆ 73961 99455.

■ TOLET 1300sft Building for Rent. Godown / Office purpose at Near Thatithopu Circle, Tirupati. Cell: 8686522333.

■ 1150Sft 2Floors(Ground&1st)+ Basement Room of 350Sft, Fully Commercial with Spacious Parking, Lift, CCTV Security Suitable for Banks, Hospitals, Show Rooms and Offices Present next to Ramachandra Pushkarini, Tirupati, ✆ 9160488157.

■ తడ (మం) కొండూరు గ్రామంలో ఉన్న అపార్ట్మెంట్ నందు 9 సింగిల్ బెడ్‌రూమ్ హౌస్‌లు అద్దెకు కలవు. కావలసినవారు సంప్రదించండి. 69030 70279.

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ Swastika Services Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul:10th Class, మంచి జీతం+ Incentives. సంప్ర: 8267820117.

HEALTH CARE

CARDIOLOGY

■ డా॥సి.వెంకటరమణ.M.D,D.M(కార్డియాలజీ),ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2Dఎకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టీ,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటెన్సివ్‌కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె కిమెటర్నిటీహాస్పిటల్,10-3-208/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183.

CHEST PHYSICIAN

■ డా॥గండికోట గురుప్రసాద్, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు, ఉబ్బసము, న్యూమోనియా, టి.బి, చూడబడును. సంప్ర: శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, (రిలయన్స్ ఫుట్ ప్రింట్ ప్రక్కన) K.T. రోడ్డు, తిరుపతి. 8099937393, 8099937392.

■ డా॥సి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజాగన్నాథ్‌అలెర్జీ&చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు.ఆస్త్మా, ఆయాసం,దెమ్ము,దగ్గు,TB,కోవిడ్‌సమస్యలకు సంప్ర : ఖాదీకాలనిమెయిన్‌రోడ్డు,తిరుపతి, 9441174811.

DIABETOLOGIST

■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబొరేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటిస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్. R.C.రోడ్, తిరుపతి. 0877-2241071.

DIAGNOSTIC CENTER

■ మోడల్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్, లివర్, కిడ్నీ,జ్వరాలకు హార్మోన్స్, విటమిన్స్, రక్త, మూత్రపరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఎకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలవు. 9666138962.

EYE CARE CENTRE

■ డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మధురై),Bangalore, Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Eomp's రీఇంబర్స్‌మెంట్Insurance&(EHS)ఆరోగ్యశ్రీ 2280488, 9849012366,Time:9.30A.M-9P.M.

NEUROLOGIST

■ డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ) తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ, నడుము,కండరాలునొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీ, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట,తిరుపతి. ✆ 9494403825.

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.

MARRIAGE SERVICES

MARRIAGE BUREAU

■ రాజుల వివాహ పరిచయ వేదిక - రాజంపేట లో 17.12.2023 జరుగును కాంటాక్ట్ వర్మ రాజు ఫోన్ : 8686473833

TOURS & TRAVELS

■ కేవలం 15K తో మీకు ఇష్టమైన Thailand/ Srilanka/ Andaman & Nikobar కి Free Tripవెళ్లే అవకాశం(TCA)మరియు ఇతరటూర్ Packeges.కొరకు సంప్ర: 9494873721.

Wanted

■ Wanted Teachers Primary all Subjects, Higher Hindi, English and Maths, Sal: 15K to 30K, CBSE Curri culum,Mangalam,Tirupati, 9392322270.

■ కాల్ సెంటర్‌లో పనిచేయుటకు ఔత్సాహికులైన యువతులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, A: 21-30వరకు,ఆ.తెలుగు బాషపై పట్టు, టెలిఫోనిక్ మ్యానర్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, 9966249187.

■ NAIK AGROS కంపెనీలో పనిచేయుటకు Sales/Marketing Executives కావలెను. Age: 18-25, Qual: 10th to Degree. Contact: 9110343867

■ బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం మదనపల్లిలో ఆఫీస్ బాయ్ & ప్యాకింగ్ హెల్పర్ A:20 to 40 & సెక్యూరిటీ గార్డ్స్ పురుషులు PF కలదు & ESI 4 Week off కలదు. 9989139239, 7396016024.

■ ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్స్ కావలెను. Tally ప్రిఫరబుల్. 4ntsolutions @gmail.com, 9603034742.

■ తిరుపతి తిరుచానూరు రోడ్డులోని Hotel నందు పనిచేయుటకు డ్రైవర్స్, Front Office (M/F), సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ కావలెను. 7207275555.

■ హోటల్‌లో సొంతముగా దోస మి.తయారు చేసి అమ్ము స్త్రీలకు ఫ్రీగా రూం,మీల్స్ పెట్టి లాభంలో అర్ధభాగం డబ్బు ఇవ్వబడును. టైలరింగ్ చేయు స్త్రీలు కావలెను.తిరుపతి, 9182307077.

■ తిరుపతి, రేణిగుంట రోడ్డు నందు గల ప్రముఖ హాస్పిటల్‌నందు పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్వైజర్స్,గార్డ్స్,లేడీగార్డ్స్ కావలెను. జీ: 17,500, 14,00 డ్యూటీ:12 గం.లు, PF&ESI సదుపాయం కలదు. ✆ 7799777680, 7032845547.

■ Office/Helper Job-10,000. ఫీల్డ్-20 to 25,000. వంటవాళ్లు-15 to 20వేలు. బిజినెస్/ రూం/ఆఫీస్ ఉన్నవారు-25K to అధిక ఆదాయం. ✆ 9390900977.

■ Wanted M/F Office Executives for Tirupati Inter/Degree Typing Knowledge,Field Executive for Loan Verification 2 Wheeler must. Send your Resume Whatsapp: 73960 73590.

■ తిరుమల బైపాస్ రోడ్, తిరుపతిలో AC రెస్టారెంట్ నందు పనిచేయుటకు Cashiers, Supervisors, Tea & Coffee Master, South Indian Assistant, Captains, Stewards, Stall Boys, Securitys కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. భోజన సదుపాయం + Non Local కి వసతి సదుపాయం కలదు. ✆ 7396599330

■ ప్రముఖ విద్యా సంస్థకు అనుభవం వాక్ చాతుర్యం కలిగిన లేడీ కౌన్సిలర్ & లేడీ కంప్యూటర్ ఆపరేటర్ & లేడీ టెలికాలర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9032030124

■ Wanted Sales Executive for Gym Equipment Showroom at Tirupati Qualification: Degree Fresher. Contact : 99890 33307.

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు MF కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561

■ Lady Doctors Wanted Qualification : MBBS / BAMS / BHMS with 1 Year Experience and Interest in Gynaecology. Contact: Dr. Andal's Hospital, Near S2 Cinema Hall, Pogathota, Nellore. Ph: 9908854316, 8331889943.

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్స్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ కన్స్ట్రక్షన్ రాజు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15000-40000/-, ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995305959

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9848571888 / 9640400073.

■ SL హోం కేర్ వైజాగ్ & Hyd ఇండ్లలో ముసలి వాళ్ళను,మంచానఉన్న రోగులదగ్గర24గం.ఉండి పనిచేయుటకునర్సులు,కేర్‌టేకర్లు(స్త్రీ/పు)కావలెను.ఫ్రీభోజనం+వసతి+జీ:15వేలు.8125817240

■ Wanted Male or Female Part Time Tuition Teachers, (Sal: 3K to 4K) & Co ordinators (10K), Timing: 5.30 to 8.30,. Railway Colony, Tirupati, 7989073897.

■ డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్లు కావలెను. చిత్తూరు, బెంగళూరు నందు పనిచేయుటకు వెస్‌సన్ ట్రాన్స్‌పోర్ట్స్ ప్రై.లిమిటెడ్, చిత్తూరు, 9986459434, 9441606421.

■ High-School Physical Science and Hindi Teachers (Part time). Salary: 15K, PRO's. కావలెను, Tirupati, ✆ 8179467247.

■ తిరుపతి & సూళ్ళూరుపేటలో Sri Pvt Ltd కంపెనీ నందు జాబ్ చేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, ఫీల్డ్ మార్కెటర్స్&టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 83093 08050.

■ Wanted Teachers for Pre-Primary and Primary all Subjects, High School Hindi & Social Studies in a reputed School of Renigunta. 9032008952.

■ Wanted Service Advisors with Experience working at Car Show rooms in and around Tirupati, Interested Candidates can Call: 8712379222.

■ Topline Business Support Solutions Pvt, Ltd)తిరుపతి, భారీ స్టీల్ పరిశ్రమ నందు పనిచేయడానికి 2-4 సం.ల భారీ పరిశ్రమలో పని చేసిన అనుభవం ఉండి ITI చదివిన ఎలక్ట్రీషియన్లు, ఫిట్టర్స్ కావలెను. Walk In 21, 22.10.2023, తిరుపతి, 9989305114, 8971328914.

■ Wanted Team Leader and Collection Executive for 2 Wheeler in Tirupathi and Pelaru Areas. Contact : 63004 90073, 97010 72432.

■ మా ఆఫీసు న్యూ బ్రాంచ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ఎవరికి వారు వ్యక్తిగతంగా పరిశీలించుకుని ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారు తెలిపే రేటు క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ.: 90/-

CONTACT : 9440166091, 9951602970